


# గొడుగు

వట్టూరి

రేకు షెడ్డుమీదపడి టపటపా శబ్దం చేస్తున్నాయి వాన చినుకులు. చొక్కా యెక్కడ తడుస్తుందో అని మరికాస్త లోపలికి జరిగాడు విశ్వం.

"ఈ వాన యెక్కువౌతుందే కానీ తగ్గదు" నిట్టూర్చాడు. షెడ్డుకింద జనం కిటకిటలాడుతున్నారు. అంతవరిలో కూడా చాలా వుక్కగా వుంది.

"ఈ బస్సులోహటి సమయానికి రావు" విసుక్కున్నాడొక ముసలాయన.

పక్కనున్న వడుచు కుర్రాడు వుందో లేదో అన్నట్టు మాటి మాటికీ రిస్టువాచీ వైపు చూస్తున్నాడు, సగం తడిచిన జుత్తుని పైకెగదోసుకుంటూ.

"అబ్బా, ఆరింటికే యెంత చీకటైపోయినా దబ్బా, కాస్త ఆపింటా జరుగూ" మాట్లాడుతూనే విసుకున్నాడో పల్లెటూరి ఆసామి.

విశ్వం దృష్టి యిక్కడెక్కడా లేదు. అంత వర్షంలోనూ దర్జాగా గొడుగుల కింద వడిచిపోతున్న వాళ్ళనీ చూస్తున్నాడు.

"నాకూ ఓ గొడుగుంటే, ఈ పాటికి యిల్లు చేరుకుందునా?" అయినా ఆశయితే వుందికానీ డబ్బేదీ?

డబ్బు! వెధవ డబ్బు! దాన్ని తల్చుకుంటేనే విశ్వానికి భయం వేస్తుంది.

ప్రతియేడూ సరిగ్గా వానాకాలంలో అనిపిస్తుంది విశ్వానికి గొడుగొహటి కావాలని. నెలజీతం వారం పదిరోజుల్లోనే అయిపోతుందాయె. మిగిలినా ఒకటో అరో! అదీ యెంత జాగ్రత్తగా వాడితే! అది కాస్తా యే బాబిగాడి జలుబుకో, నాని గాడి జ్వరానికో ఖర్చయిపోకుండా వుండాలిగా? కొనాలి కొనాలనుకుంటూండగానే వర్షాల కాలం కాస్తా దాటిపోతుంది.

"లాభంలేదు, అప్పు చేసన్నా సరే రేపో మరెప్పుడో కొనేస్తాను. అసలు శకుంతల రోజూ అంటూనే వుంటుంది 'మీకో గొడుగు కావాలి సుమండీ' అని."

శకుంతల జ్ఞాపకానికి రాగానే మల్లెపువ్వులు మదిలో మెదిలాయి. వాటితో పాటు యీ నెల చేసిన అప్పులూ తొంగి చూశాయి.

జేబులో అర్ధరూపాయకాసు, వెచ్చగా కునుకుతున్నది. ఈ వర్షం కనక లేకపోతే హాయిగా పది పైసలకి మల్లెదండ కొనుందును కదా! విచారించాడు విశ్వం.

ఏదున్నా లేపోయినా, ప్రతిరోజూ సాయంత్రం శకుంతలకి పువ్వుల పొట్లం మాత్రం తీసుకెళ్తాడు. బస్సుకి, విశ్వానికీ యెప్పుడో కాని పడదు. ఎందుకూ. రానూపోనూ బస్సువాడికి పొయ్యడం? ఆ డబ్బెట్టి, యే పువ్వులో కొంటే హాయి కదూ.

అధవా గొడుగు కొందామన్నా నాలుగో ఐదో రూపాయలకి వచ్చి చావదు కదా. కొత్తదైతే యెంత .లేదన్నా పదిహేనుకి తగ్గదాయె!

విశ్వం దృష్టి పక్కనున్న ముస

లాయన చేతిమీదే పడిందిసారి. రెండు చేతుల్లో రెండు సంచీలు పాపం అతగాడిని కుంగదీస్తున్నాయి. చంకలో కొత్త గొడుగు. ఎవరికీ పొడుచుకోకుండా జాగ్రత్తగా నిల్చున్నాడాయన.

ఎంతకొన్నాడో గొడుగు! అడుగుదునా? అనిపించింది. మళ్లీ యెందుకులే, అడిగినంత మాత్రాన అది నాదికాదుగదా! అనుకున్నాడు.

ఇక్కడే వుంది మగాళ్ళకి ఆడాళ్ళకీ తేడా, యిదే అడదైతే, యెక్కడ

ఈలోగా బురబుర లాడుతూ వచ్చేసింది బస్సు. ఎప్పుడూ బస్సు మొహం చూడని వాళ్ళలా పొలోమంటూ కొంతమంది అటు పరుగెత్తారు.

'మహా రద్దీగా వుంది సుమా' గొలుసులు పట్టుకుని వేళ్ళాడుతున్న మనుషులని చూస్తుంటే వికారం లాంటిది కలిగింది. ఇంతమంది యెలా పుట్టారబ్బా! నిజమే, జనాభా పెరిగిపోతున్నది. బస్సులోనిక్కీ, భారతం జనాభాకీ వున్న సంబంధం ఛస్తే బోధపడదు విశ్వానికి.

---

వచ్చేదే వర్షాకాలం!

గొడుగు లేందే కాలు కదపలేం!

గొడుగు కొనాలంటే ఎంత చికాకో కొంతమందికి. అయినా దేశంలో ఎంత మంది మతిమరుపు మహనీయులు లేరు? రద్దీ వున్న బస్సుల్లో అదే పనిగా తిరుగుతూంటే కనీసం ఒక్క గొడుగు చేతికందదా? కానీ కానీ .

---

కొన్నారు? యెప్పుడు కొన్నారు? యెంతక్కొన్నారు? యేదీ, ఓసారిలా యివ్వండి, చూస్తాను .. యిత్యాది ప్రశ్నలొచ్చుండేవి.

ముసలాయన చంకలో వున్న గొడుగుని చూస్తుంటే వైరాగ్యంరాదుకదా అని భయపడ్డాడు విశ్వం.

'పిధవ గొడుగు, యెంత బావుందో' గొణుక్కున్నాడు.

"ఏం, డబ్బు లేదూ!" అంతరంగం వెక్కిరించింది. నిజమే, డబ్బు వుండాలే కానీ వుంటే బాగుండకేం?

"వెళ్ళవయ్యా, వెళ్ళూ లోపలికి" గదమాయిస్తున్నాడో కుడు గుంపును ముందుకి తోస్తూ.

'ఉండు .... యెక్కాలా . .. అరిస్తే యెలా?'' మెట్టుమీదే మంచని వాదన ప్రారంభించాడా శాస్త్రీ.

సర్లేవయ్యా కదులూ, యివతల తడిసిపోతూంటే.''

చినుకులు టపటపా రాలిపోతున్నాయి. కండక్టరు హాయిగా పోమూల నించున్నాడు తనకేం పట్టనట్టు.

"అయ్యో. కొ_త్త ముందుకి జరగాలి" బస్సులోంచెవరో అరిచారు. అదెవరినుద్దేశించో?

విశ్వం యెక్కబోయేంతలో ముసలతను అడ్డుపడ్డాడు. అతని వెనకాల యింకా యింత గుంపు!

"ఎక్కవయ్యా" చికాగ్గా అరుస్తున్నారు బయటి వాళ్ళు. ఆయన్ని వంకలోని గొడుగు యెక్కనివ్వటంలేదాయె.

రెండు చేతులా రెండు సంచీలు, చంకలో గొడుగుతో బస్సెక్కడవంటే మాటలా? అందులోనూ యిలాంటప్పుడు. మాటి మాటికీ అడ్డం తిరుగుతున్నది మాయదారి గొడుగు.

"ఇలా యివ్వండి మాస్టారూ, నేపట్టుకుంటా" సాయంగా చెయ్యి చాపాడు విశ్వం.

"వెయ్యేళ్ళు వర్ధిల్లు నాయనా! వెనక్కి చూడకుండానే అతను దీవించాడు. గొడుగు విశ్వం చేతిలోకి మారింది. ముసలాడినయిపోయానా, .గొణుగుతూ ఆయన లోపలికి యెక్కాడు.

వెనక రాపుడూ .. ముందు తోపుడూ.

విశ్వం యెక్కి యెక్కగానే గంయ్‌మంది కండక్టరు యీల. ఒక్క కుదుపుతో బస్సు వేగాన్నందుకుంది.

టికెట్ .. టికెట్ అలా అరుస్తూనే వున్నాడు కండక్టరు. పద్మవ్యూహంలోకి అభిమన్యుడు కూడా అతను గుంపులో దొరబడుతున్నంత దాక చక్యంగా వెళ్ళుండడు.

విశ్వం కళ్ళు ముసలాయనకోసం వెతికాయి. అంత మందిలో ఆయన కనిపించలేదు.

మెట్లు దగ్గరగా నిల్చున్న విశ్వం బయటికి చూశాడు. రోడ్డు దీపాల కాంతిలో జలజలా జారుతున్న వర్షం హెచ్చినట్టు అనిపించింది.

తను దిగిపోవల్సిన స్టాపింగు రానే వచ్చేస్తున్నది. ముసలతనికోసం మరోసారి వెతికాయి విశ్వంకళ్ళు. ఆయన కనిపించలేదు.

"ఇప్పుడు నా దగ్గిరే గొడుగుంది కదా, దిగిపోతేనేం?" అనుకున్నాడు విశ్వం. చిలిపిగా అనిపించిందీ వూహ అతగాడికి.

ఆయన పాపం గొడుగుకోసం వెతుక్కోడూ?

ఎందుకు వెతుక్కోడూ? విశేషంగా వెతుకుతాడు కానీ అప్పటికి తనక్కడుంటేగా, పోనీలే, చూడ్డానికి కాస్తంత వున్నవాడిలాగే వున్నాడు. ఇది పోతే మరోటి కొనుక్కుంటాడాయన.

బస్సు ఆగింది.

ముసలాయన యే మూలనుంచెన్నా చూస్తున్నాడేమో! వంకయిస్తూనే దిగేశాడు విశ్వం. టప టప రాలిపోతున్నాయి చినుకులు. కంగారుగా వుంది విశ్వానికి. వెధవ తద్దినం. యెప్పుడూ లేంది యీ వాళెందుకిలా చేసాను చెప్మా! తప్పుగాదూ? పోనీ గొడుగుని బస్సులో పడేద్దునా! కంగారు

పడి పోతున్నాడు.

గంయ్‌మంటూ కదిలిపోయింది బస్సు.

తమాయించుకుని ఓసారి చుట్టూచూసి, గొడుగు తెరిచాడు. సరికొత్త గొడుగు, చాలా బావుంది. తుంపరకూడా మీద పడ టంలేదు.

చకచకా నడిచి పోతున్నాడు విశ్వం. దర్జాగా! హుందాగా వర్షం నీళ్లు గొడుగు మీదపడి వింతగా శబ్దం చేస్తూంటే ఆనం దంగా వుందతనికి.

చిలిపితనం ఆలోచనలని వలవేసి ఆపే సింది.

హఠాత్తుగా గొడుగెక్కడిదని శకుంత లడిగితే?

"అప్పుడేదో వొహటి చెప్పొచ్చులే" నిశ్చయించేసాడు విశ్వం.

'ఎవరికేది రాసుంటే అది జరుగు తుంది. పాపం, ముసలాయనకివాళ గొడుగు దక్కకూడదని రాసుంది కాబోలు' విశ్వా నికి యింతకాలానికి వేదాంతం చాలా వచ్చింది.

* * *

"ఇది నాది .

ఊహూ, నాదీ.

ఒదులు, నాన్నతో చెప్తా.... వానిగాడు బావిగాడి చేతిలోంచి గొడుగు తీసుకుంటు న్నాడు.

"నాన్నా" బావిగాడు రాగం ఆలపిం చేసాడు.

"నీపు చీరి, చీపురు కడతాను, వెధవ ల్లారా, అరుపులూ మీరూను! పదండి భోజ నానికి" శకుంతల చర్రుమంటూ విరుచుకు పడింది చెప్పకేం కానీ, విశ్వంకూడా కొంచెం గుటుసుకున్నాడు.

కిక్కురుమనకుండా కుర్ర వాగమ్మ లిద్దరూ వంటింట్లోకి నడిచారు. శకుంతల గోడమన్న కొక్కానికి తగిలించింది గొడు గుని.

"నీకా గొడుగెక్కడిది నాన్నా?"

ముద్ద నోట్లో పెట్టుకోబోతున్న వాడల్లా వులిక్కిపడ్డాడు విశ్వం 'కుర్ర కుంక యెక్కడిదని అడుగుతాడేం?' బావి గాడివైపు మింగేసేలా చూశాడు.

"మీ నాన్న యెప్పుడూ యింతేనా, పూరించి పూరించి మరీ తెస్తారన్నీ"పప్పుడి మరి కాస్త వేసింది శకుంతల.

ఆ మాటల్లో యెంత అభిమానం! యెంత అనురాగం!

"నాన్నా, మరేం, యివాళ బావిగాడిని టీచర్ కొట్టిందితెల్సా?"వానిగాడు ఫిర్యాదు.

"ఊహూ, లేదు" కుర్రవెధవ అభి మాన పడ్డాడు.

"కాదూ, హోంవర్కు చెయ్యమంటే చెయ్యకుండా.... చేశానని అబద్ధమాడాడు. అందుకని"వానిగాడు చెప్పుకుపోతున్నాడు.

"ఈ వయసునుంచీ అబద్ధాలుకూడానా? యివాళ అబద్ధమాడితే రేపు దొంగతనం కూడా చేస్తాడు ... నేనయితే ...నీపు చీరి చీపురు ..."శకుతలకి పిల్లల్ని అతిగారాబం చెయ్యడం యిష్టంలేదు. పొద్దయితోతా

రేమో అన్న భయం.

విశ్వం దిగాలుగా శకుంతల వైపు చూసాడు.

శకుంతల కొడుక్కి బుద్ధి చెబుతు న్నది. "చూడు, నాన్నగారిని చూసి నేర్చుకో, యెప్పుడన్నా అబద్ధం చెబు తారా "

చురుక్కుమంది విశ్వం మనసు. శకుంతలకి నా మీద యెంత నమ్మ కమో!

శకుంతలకు ద్రోహం చేస్తున్నట్లని పించింది. 'నిజం తెలిస్తే తనెంత బాధ పడుతుంది? బాధ మాట అటుంచి, నా మీ దెలాంటి భావన యేర్పడుతుందో? ఛ నేరక పోయి చేసాను వెధవ పని.

అన్నం సయించలేదు. చెయ్యి కడు క్కుని లేచిపోయాడు.

ఈ బుద్ధి యింతకు ముందున్నా బాగుండిపోయేది.

"నువ్వు తప్పు చేసావు నువ్వు దొంగవి" విశ్వం అంతరాత్మ గోల పెట్టింది.

బాధగా తల పట్టుకుని మంచంమీద వాలిపోయాడు విశ్వం. కళ్లెదురుగా గోడకి వేలాడుతున్న గొడుగు విశ్వాన్ని వెక్కి రిస్తున్నట్టనిపించింది.

'హాయిగా వుండవల్సిన వాడిని! యెందుకిలా అయిపోయాను?'' బాధప డ్డాడు విశ్వం.

అతనికాగొడుగుని చూస్తూంటే మునుపెన్నడూ లేని బాధ, జలదరింపు.... యెందుకో?

విశ్వం దొంగ కాడు కాబట్టి .. మన సులో మానవత్వం వుండ బట్టీను.

'శకుంతలా" అరిచాడు విశ్వం.

పక్కనే కూర్చుని తమలపాకులు చుడు తున్న శకుంతల ఉలిక్కిపడింది.

"ఆ గొడుగుని అక్కడినించి తీసేయ్, మరెక్కడన్నా పెట్టేసేయ్" మనసులో బాధను బయటికి చెప్పలేక పోతున్నాడు. భయంగా కళ్ళు మూసుకున్నాడు.

ఎందుకని అడగకుండా చెప్పినట్టు చేసింది శకుంతల. పక్కనే పడుకున్న భర్త వైపు ప్రేమగా చూసింది.

గాలికి కిటికీ రెక్కలు కొట్టుకుంటూనే వున్నాయి పక్కింటి రేడియో సన్నగా గొణిగింది. 'బంగళా ఖాతంలో వాయు గుండం..

విశ్వం కిటికీ మూసేశాడు.

నానిగాడు బాబిగాడూ హాయిగా నిద్ర పోతున్నారు, శకుంతల తన మట్టూ చెయ్యి వేసుకు పడుకున్నా, విశ్వానికి ఆరాత్రంతా ఆదోలా వుంది.

శకుంతలని మరింత దగ్గరకు తీసుకు పడుకున్నాడు. నిద్రలో శకుంతల పెద వులు చిన్నగా నవ్వుకున్నాయి. విశ్వం కలత నిద్రకి కూడా అతీతుడయాడా రాత్రి.

నానిగాడు కిటికీలోంచి కాయితం పడ వలు విసురుతున్నాడు. బాబిగాడికి పడవ

చెయ్యటం రాలేదు

తంటాలు పడుతున్నాడు. వర్షం చిట చిటగా కురుస్తూనే వుంది. వాన కాలం అంటే కుర్రాళ్ళకి సరదా. బడికెళ్ళక్కర్లేదు!

విశ్వానికి వర్షాన్ని చూస్తూంటే ఒళ్ళు మండిపోతూంది.

ఒక్క పిసరు తెరిపిస్తే చక్కా పోదును కదు, లేపోతే యీ గొడుగొకటి దీన్ని తీసికెళ్లాల్సి వస్తుంది.

ఇప్పుడు గొడుగంటే నిండా భయం పట్టుకుంది విశ్వానికి. చేసేది లేయల్దేరాడు.

ఆఫీసు అట్టే దూరం లేకపోయినా వర్షంలో నడిచేకన్నా బస్సులో వెళ్ళిపోవడమే వుత్తమంగా తోచింది. ఆ రాస్తా దూరం నడిచేలోగా అందరూ తన వైపే, చేతిలోని గొడుగు వైపే చూస్తున్నట్లనిపించింది. ఎవరిపీ కన్నెత్తి చూడ్డానికి ధైర్యం చాలేదు

* * *

‘‘ఏరోయ్, కొత్త గొడుగు.... రమాపతి అరిచాడు——ఎప్పుడు కొన్నావేమిటి?’

‘‘ఆఫీసులో అడుగు పెట్టగానే వాడి కంట పడ్డానేవిటా’ విశ్వం మనసులోనే తిట్టుకున్నాడు. గొడుగు మూసి బల్ల పక్కనే వుంచాడు.

కుర్చీలో కూర్చుని కాలర్ సర్దుకున్నాడు.

‘‘ఎప్పుడు కొన్నావేంటి?’’ రమాపతి వింతలా పట్టుకున్నాడు.

‘‘యిప్పుడే .... అబ్బే .... నిన్నే.... నాన్నేసాడు విశ్వం.

‘‘సుబ్బారావూ విశ్వం గొడుగు కొన్నాడు, చూశావా?’’

‘‘గొడుగు నెప్పుడూ చూడనట్టవుతా రేంటో’’ విసుక్కున్నాడు విశ్వం.

‘‘చాలా బావుందిరోయ్ ...యెక్కడ కొట్టేశావేంటి?’’ గతుక్కుమన్నాడు విశ్వం.

వీడుకానీ నిన్నటి సంఘటన చూళ్ళేదు కదా? తెలీసట్టు హాస్యం చేస్తున్నాడో యేం ఖర్మవో?

సుబ్బారావ్ గొడుగునిపక్కకి పెట్టేశాడు. ‘నిన్నో పదిరూపాయలు అప్పు అడిగితే లేదంటివి ...యిదా కారణం ...చాలా బావుందిలే, జాగ్రత్తగా వాడుకో.’’

‘పదిహేను రూపాయలుండదూ యీ గొడుగు?’’ ఏం చెబుతాడు సమాధానం?

సుబ్బారావే మళ్ళీ బుర్రూపాడు. ‘‘వుంటుందిలే, యేం!’’ మేనేజరు పిలుస్తున్నాడనగానే వెళ్ళిపోయాడు సుబ్బారావ్. ఇటూ అటూ చూడ్డానికి భయం వేసి ఫైల్లో తల దూర్చేశాడు విశ్వం. ‘‘నిన్నటి బస్సులో సుబ్బారావుకాని వున్నాడేమిటి చెప్మా!’’

అర్థంలేని అనుమానం ఏడిపిస్తూనే వుంది.

నాలుగ్గంటలకే బయట పడ్డాడు విశ్వం. వొంట్లో బాగాలేదంటూ.

నల్లటి మబ్బు దట్టంగా కమ్మటంవల్ల, రోజూకన్నా వెల్తురు తక్కువగానే వుంది. మేఘాలు ఒక్కచోట వుండకుండా యిటూ అటూ కదుల్తూనే వున్నాయి. సన్నగా జల్లు

పడుతున్నాది. బస్టాండు చేరాడు విశ్వం. దూరంగా వస్తూకనిపించింది బస్సు రాగానే దొరకడం అదృష్టమే

బస్సెక్కతూ వుంటే గుండె గుబేలు మంది విశ్వానికి.

అతని వెనకాల మెట్టు దగ్గర నిన్నటి మునలాయన! వాన తుంపర పడుతూం దని మదుటికి చెయ్యి అడ్డంపెట్టుకున్నాడు. ఒక్క వురుకులో దిగిపోవాలని పించింది విశ్వానికి. కానీ,దూకలేకపోయాడు. తలుపు పక్కనే వున్న కిటికీ దగ్గరి సీటులో కూర్చున్నాడు. గొడుగుని పక్కనున్న కడ్డీకి తగిలించాడు.

"కాస్త పక్కకి జరుగు బాబూ' మున లాయన మరెక్కడా చోటు లేనట్టు విశ్వం పక్కకే చేరాడు.

బస్సు కదిలింది.

విశ్వం కిటికీలోంచి బయాటికి చూస్తు న్నాడు.

పక్కకి చూడాలంటే భయంగా వుంది.

అయన నన్ను పోల్చి వుంటాడు .. పలుగురిముందూ ...యిప్పుడెలాగా? 'అది నా గొడుగేనా?' అనడిగితే యేం చెప్పను, భయం భయంగా పక్కకి చూశాడు.

మునలాయన కడ్డీకి వేళ్ళాడుతున్న గొడుగునే చూస్తున్నాడు, మధ్య మధ్య ఏదో గొణుగుతూ.

ముచ్చెమటలు పోసాయి విశ్వానికి.

అతను అడగనే అడిగాడు "ఓసారిలా యిస్తావా ' అని.

ఎందుకని అడగలేకపోయాడు విశ్వం. మునలాయన గొడుగుని తనివితీరా చూసే శాడు.

"యిందా ...తీసుకో,జాగ్రత్త" అంటూ యిచ్చేశాడు. దాన్ని మళ్ళీ కడ్డీకి తగిలిం చేసాడు విశ్వం.

"ఖరీదైన వస్తువు ...దాన్నలా తగిలిం చెయ్యకు మర్చిపోతావు....చేత్తో పట్టుకో" మునలాయన హెచ్చరించాడు చొరవగా

విశ్వం అతని కళ్ళలోకి చూశాడు.

మునలాయన విశ్వాన్ని గుర్తు పట్ట లేదు. చిరునవ్వు నవ్వాడు.

"నిన్నే కొన్నాను కొత్త గొడుగు .. యిలాగే బస్సెక్కుతూంటే మాష్టారూ.... పట్టుకుంటా నన్నాడో కుర్రాడు....యేదీ ...నేనలా గుంపు మధ్యలో వుండగా దిగిపోయినట్టున్నాడు ... హ హ మునలా యననవ్వుకున్నాడు. 'చూడ్డానికి మంచివాళ్ళ లాగే వుంటారు యెవర్నీ నమ్మకూడదండే!"

ఆయన ప్రశ్నకి విశ్వం జవాబియ్య లేదు. యివ్వలేడు కూడా!

కిటికీ వూచకి తగిలించున్న గొడుగు వైపు చూశాడు విశ్వం.

"అది యీయనదే నన్ను గుర్తుపట్ట లేదు కాబట్టి సరిపోయింది. లేపోతేనా...."

"ఈ గొడుగు యీయనకే చేరాలి.... యెలా? తనకా నిజం చెప్పే ధైర్యం లేదాయె!

మెరుపులా తట్టింది ఆలోచన.

విశ్వం దిగాల్సిన చోటు యింకా చాలా

దూరంలో వుంది. బయట జల్లు పడుతు న్నది. బస్సు యేదో స్టాపింగ్‌లో ఆగు తున్నది.

"గొడుగుని వుంచేసి దిగిపోతాను. అది చేరవలసిన వాళ్ళకే చేరుతుంది' యింతకన్నా ప్రస్తుతం చెయ్యగలిగింది లేదని పించింది విశ్వానికి.

ఎవరో యిద్దరు యెక్కారు. బస్సు కదిలే సమయంలో గబుక్కున దిగిపో యాడు విశ్వం. బస్సు కదిలింది వాన తుంపరలు జోరుగా పడుతున్నాయి. కొద్ది సేపట్లో బాగా వర్షం రావచ్చు

విశ్వం హాయిగా ఫీలయ్యాడు. ఆ గొడుగు చేరవలసిన వాళ్ళనే చేరింది. ఆనందంగా వూపిరి పీల్చుకున్నాడు. తడిసి పోతున్నా అతనికిప్పుడేం అనిపించటం లేదు. కానీ....ఆ ఆనందం యెక్కువసేపు పట్టలేదు. కదిలిపోతున్న బస్సులోంచి 'మాష్టారూ, గొడుగు! అనే కేక, టప్ మన్న చప్పుడూ వినిపించాయి. కదిలిపో తున్న బస్సులోంచి రంయ్‌మని దూసుకు వచ్చింది కొత్త గొడుగు, విశ్వం కాళ్ళ ముందు పడింది. విశ్వం కళ్ళు చిట్లించి చూశాడు. సాగిపోతున్న బస్సు కిటికీ లోంచి, లీలగా కనిపించింది ముసలాయన ముఖం. వాన యెక్కువయింది. నేలమీద పడుంది కొత్త గొడుగు కళ్లార్పకుండా దాన్నే చూసాడు విశ్వం.

ముందుకి వంగాడు "ఊ ..యేం చేస్తాం, పద, నీతో పాటే నేనూ వస్తా!"

అతను అయిష్టంగా దాన్నందుకు న్నాడు.


# డా: పి. కుమారస్వామి దేవర

## ట్రావెలర్సు బంగళా రోడ్డు తెనాలి, (ఎ పి.)

## దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట' సంభోగకాలమందు ఆగస్మాత్తుగా కృశించుట శుక్ల నష్టము, నపుంసకత్వము. (ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్య స్తంభనకల్గి హాయినిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినవి. స్వప్నస్ఖలు) ఉబ్బసము. (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు. బొల్లి చర్మవ్యాధులు. కడుపులోనెప్పి. చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.